www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

**విలేకరులు కావలెను:**



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 171 | గురువారం | 17, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## జపాన్ చేరుకున్న సీఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** వారం రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం జపాన్ చేరుకుంది. అక్కడి భారత రాయబారి శింబు జార్జ్.. సీఎం, అధికారులకు ఆతిథ్య విందు ఇచ్చారు. టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందంతో పాటు- పలువురు తమిళనాడుకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. గురువారం టోక్యోలోని మిగతా 2లో..

## భూభారతితో సమస్యలకు చెల్లుచీటి

- నేటి నుంచి భూభారతి అవగాహన సదస్సులు
- నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రారంభించనున్న పొంగులేటి

**హైదరాబాద్,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** ధరణి స్థానంలో తీసుకుని వచ్చిన తెలంగాణ భూ భారతి కార్యక్రమం గురువారం నుంచి నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూభారతి పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపురంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. అలాగే.. వికారాబాద్ జిల్లా పుదూరు గ్రామంలో జరిగే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సుల్లో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనుంది ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. దీని ప్రయోజనం మిగతా 2లో..






## సుప్రీం తదుపరి సిజెగా జస్టిజ్ బిఆర్ గవాయ్

- సిఫారసు చేసిన కొలీజియం

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుండటంతో ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటించారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న అమ్రావతిలో జన్మించారు. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు.



## ఉర్దూ దేశీయ భాషే

- దానిని తిరస్కరించే అధికారం లేదు
- ఓ కేసులో సుప్రీం కోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. మిగతా 2లో..

## వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

- కంచగచ్చబౌలి భూములపై సుప్రీం సీరియస్
- సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం
- ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం
- నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశం
- స్టేటస్ కో కొనసాగుతుందని వెల్లడి...
- విచారణ మే 15కు వాయిదా

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు.


కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు-, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మిగతా 2లో..



## అడవుల తరహాలోనే గచ్చీబౌలి భూములు

- నివేదిక ఇచ్చిన కేంద్ర సాధికారిక కమిటీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో గచ్చిబౌలి భూముల విషయంలో పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా కేంద్ర సాధికారిక కమిటీ ఒక కీలక నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో పలు సూచనలు, సిఫార్సులతో పాటు పర్యావరణం, అడవుల పరిరక్షణపై గాఢమైన దృష్టిని వెల్లడించింది. గచ్చిబౌలి భూముల్లో మిగతా 2లో..



## గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

- సీనియర్ అధికారి స్మితాకు పోలీసుల నోటీసులు

**హైదరాబాద్,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే. ఈ చిత్రం మార్చి 31న 'సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి షేర్ చేయబడింది. ఇది మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి స్టైల్‌లో రూపొందించబడినదిగా ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. భారతీయ నాగరిక సురక్షా సంహిత లోని సెక్షన్ 179 ప్రకారం స్మితా సబర్వాల్‌కు నోటీసు జారీ చేసినట్లు- తెలిపారు. అయితే, నోటీసులో పేర్కొన్న విషయాలను ఇప్పుడే బయటపెట్టలేమని స్పష్టం చేశారు. సెక్షన్ 179 ప్రకారం కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి, సంబంధిత వ్యక్తులను స్టేట్‌మెంట్ ఇవ్వాలంటూ స్టేషన్‌కు హాజరయ్యేలా పిలిచే మిగతా 2లో..



## అక్రమ వసలదారులకు ట్రంప్ బంపర్ ఆఫర్

- స్వీయ బహిష్కరణ పథకం అందచేస్తామని ప్రకటన
- విమాన ఖర్చులతో పాటు, దారి బత్తెం ఇస్తామని వెల్లడి

**వాషింగ్టన్,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు ఇన్నాళ్లు కఠిన నిబంధనలు అమలు చేస్తూ వచ్చిన అమెరికా ప్రభుత్వం.. తాజాగా వారికి ఓ బంపర్‌ఆఫర్ ఇచ్చింది. ఎవరైతే స్వచ్ఛందంగా మిగతా 2లో..



## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

- ఈదురుగాలులతో వానలు పడే అవకాశం

**హైదరాబాద్,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, మిగతా 2లో..

## కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు

- దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం
- దేశాన్ని అవినీతిమయంగా చేశారు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసిందని.. అంతేకానీ.. దేశానికి ఆ కుటుంబం ఏం చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ క్రమంలో దేశాన్ని అవినీతిమయంగా మార్చిన విషయం మనం చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నేషనల్ హెరాల్డ్ కేసు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు- ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై మంత్రి జి.కిషన్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో బొగ్గు, హెలికాప్టర్, బోఫోర్స్ కుంభకోణాలు లాంటివి ఎన్నో జరిగాయన్నారు. ఆ క్రమంలో జరిగిన మరో పెద్ద కుంభకోణమే నేషనల్ హెరాల్డ్ అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్య్ర సమరయోధులు నేషనల్ హెరాల్డ్ స్థాపిస్తే.. దానిని దొడ్డి దారిన సోనియా, రాహుల్ గాంధీలకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీకి తరలించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడం సిగ్గు మాలిన చర్య అని మిగతా 2లో..





## వ్యవసాయరంగంలో ఎఐ వినియోగం

- చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు హెచ్చరిక
- అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** వ్యవసాయ రంగంలో ఎఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరులతో సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## జపాన్ చేరుకున్న సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ.. జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో సమావేశం కానున్నారు. సాయంత్రం తొషిబా ఫ్యాక్టరీని రాష్ట్ర బృందం సందర్శించనుంది. ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి గురువారం జపాన్ చేరుకోనున్నారు.

## గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

(మొదటి పేజీ తరువాయి)

అధికారం కలిగి ఉంటాడు. ఈ నిబంధనల ఆధారంగానే స్మితాకు నోటీసు పంపినట్లు- తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రజా చైతన్యాన్ని కలిగించే భాగంలో ఉన్న ఒక అధికారికి నోటీసు రావడం పట్ల అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏఐ చిత్రాన్ని షేర్ చేయడం వల్ల నేరపూరిత చర్యలకు దిగడమేంటన్న ప్రశ్నలు కూడా తెరపైకి వచ్చాయి.

## వ్యవసాయ రంగంలో ఏఐ వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదే విధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాల్లో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడ లను ముందే గుర్తించి ।శస ÷ఔశసగ ÷ూష।ప ద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ??వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామార్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి ।షశ ÷ఔసి।-ష స।÷ఎసష సమర్పించాల్సిందిగా ఆదేశించారు. గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ అన్నింటిని పరిశీలించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆమోదం మేరకు సదరు కంపెనీలతో కల్సి పనిచేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

## అక్రమ వసలదారులకు ట్రంప్ బంపర్ ఆఫర్

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా వీడి తమ స్వదేశానికి వెళ్లిపోతారో.. వారికి విమాన టికెట్లతో పాటూ కొంత ఆర్థిక సాయం కూడా చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అమెరికా నుంచి బయటికి పంపించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. అమెరికాలోని వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ దేశం విడిచి వెళ్లేవారికి విమాన ఛార్జీలు, స్టైఫండ్‌ను అందిస్తున్నట్లు- చెప్పారు. ఈ సందర్భంగా యాంకర్ ట్రంప్‌కు ఓ వీడియో చూపించారు. ఓ వ్యక్తి 20 ఏళ్ల క్రితం చట్టవిరుద్ధంగా అమెరికాకు వచ్చాడని, ప్రస్తుతం అతికి పిల్లలు కూడా ఉన్నారని ఆ వీడియో సారాంశం. తాను ఓటు వేయలేకపోయినా, తాను ట్రంప్‌కు మద్దతు ఇచ్చేవాడినని ఆ వ్యక్తి తెలిపారు. ఈ వీడియో చూసిన ట్రంప్.. ఇలాంటి వ్యక్తిని తమ దేశంలో ఉంచుకోవాలని అనుకున్నట్లు- చెప్పారు. ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా చెప్పారు. వలసదారులను దేశం నుంచి పంపించడమే తమ ప్రథమ లక్ష్యమని, అయితే వారు ఉండడానికి అర్హులని తేలితే.. తిరిగి వెనక్కి తీసుకురావడానికి కూడా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వీయ బహిష్కరణకు తుది ఉత్తర్వులు పొంది కూడా 30 రోజులు దాటి అమెరికాలో నివసిస్తున్న వారికి రోజుకు 998 డాలర్లు జరిమానాగా విధిస్తామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్వీయ బహిష్కరణ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. స్వతహాగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లడం వెళ్లాలనేకునే వారికి సాయం అందిస్తామని చెప్పారు. తమ దేశాలకు వెళ్లే క్రమంలో చార్జీలను భరించలేకపోతే.. సబ్సిడీ విమాన సర్వీసుకు కూడా అర్హులవుతారని అధికారులు పేర్కొన్నారు.

## భూభారతితో సమస్యలకు చెల్లుచీటి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం, రైతులకు, పర్యా వర ణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డులను సరికొత్తగా సృష్టించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకు సహాయపడుతుంది. అంతేకా కుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది.

## సీఈసీ, ఈసీల నియామకంపై విచారణ

**మే 14న విచారణ వాయిదా**

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** సీఈసీ, ఈసీల నియామక చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై మే 14వ తేదీన విచారణ చేపట్టనున్నట్లు- సుప్రీంకోర్టు బుధవారం వెల్లడించింది. ఓ పిటిషన్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్.. ఈ విషయంలో త్వరగా విచారణ జరపాలని సర్వోన్నత న్యాయస్థానానికి ఆయన విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై వచ్చే నెలలో విచారణ జరపనుంది. అదేరోజు భూసేకరణతో పాటు- అనేక ఇతర కీలకమైన కేసులను ఈ రోజు ధర్మాసనం విచారిస్తుందని జస్టిస్ సూర్య కాంత్ తెలిపారు. కాగా, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ- నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ 2023లో కేంద్రం చట్టాన్ని తీసుకువచ్చింది.

## కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. 2012లో నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై దర్యాప్తు జరపాలంటూ సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారన్నారు. అందులోభాగంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఆయన కేసు వేశారని తెలిపారు . అయినా.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వీరికి భయపడి కేసులు వెనక్కి తీసుకోవాలా? అని పార్టీని సూటిగా ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం దర్యాప్తు జరపాలని చెప్పిందని గుర్తు చేశారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఆయన సూచించారు. ప్రజలను తప్పుదారి పట్టించడంతోపాటు ఈడి కార్యాలయాల ముందు ధర్నా చేయడం మానుకోవాలని వారికి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు.

కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని, సుప్రీంకోర్టు, హైకోర్టును తప్పుపట్టడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కేసులు ఎందుకు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆయన డిమాండ్ చేశారు. చట్టానికి వీరేమైనా చుట్టాలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎందుకు ధర్నా చేస్తున్నారంటూ మండిపడ్డారు. తప్పు జరగలేదని కాంగ్రెస్ పార్టీ భూకయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసు కొట్టేయాలంటూ సుప్రీంకోర్టు, హైకోర్టు ఎందుకు వెళ్ళారని ఆయన ప్రశ్నించారు. ఇలా వెళ్లడం రాజ్యాంగబద్ధమైన సంస్థలను అవహేళన చేయడమేనని పేర్కొన్నారు. సోనియా, రాహుల్ గాంధీలు దేశం కోసం చేసిన పనులు కావన్నారు. వీరు బహిరంగ అవినీతికి పాల్పడ్డారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ పెట్టింది. ఈ కేసును ఏప్రిల్ 25వ తేదీన విచారణ జరపనున్నట్లు- ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. అయితే ఇదే కేసులో ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటలకే సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చడం గమనార్హం.

## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు- ఉరుములు, మెరుపులతో

కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల ఆవర్తనం.. బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోయింది. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలును తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది. గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## ఉర్దూ దేశీయ భాషే


(మొదటి పేజీ తరువాయి)

కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ-షన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్. పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీ-ష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాష ఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలిపంది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లు ఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది. ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండో-ఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్దాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు- కోర్టు వెల్లడించింది. మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీ-షనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.

## వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను



తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

## అడవుల తరహాలోనే గచ్చీబౌలి భూములు

(మొదటి పేజీ తరువాయి)

అటవీ లక్షణాలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ చేసిన సీఈసీ, తుది నివేదిక కోసం అటవీ సర్వే అనంతరం నాలుగు వారాల గడువు కోరింది. సీఈసీ నివేదిక ప్రకారం, హైకోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు గచ్చిబౌలి భూములపై ఎలాంటి కొత్త నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టరాదు. ఇది పర్యావరణానికి గల ప్రమాదాన్ని తక్షణమే నివారించేందుకు తీసుకున్న ప్రాథమిక చర్యగా పేర్కొనవచ్చు. అటవీ లక్షణాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడంలో అటవీ శాఖ, పర్యావరణ నిపుణులు, ఐటీ-, రిమోట్ సెన్సింగ్ నిపుణులతో కూడిన కమిటీని పునఃఆయోజించాలంటూ సిఫార్సు చేసింది. అలాగే, గ్రామీణ,పట్టణ భూగతుల మధ్య స్పష్టత తీసుకురావాల్సిన అవసరాన్ని సూచించింది. తెలంగాణ స్టేట్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ పర్యావరణ అంచనా నివేదికను ఉద్దేశపూర్వకంగా నివారించిందని సీఈసీ ఆరోపించింది. ఇది గచ్చిబౌలి భూముల అభివృద్ధిపై సరైన సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకున్నట్లు- భావించవచ్చు. దీనిపై దావాలకు సంబంధించి పూర్తి స్థాయి ఆడిట్ అవసరం అని కమిటీ స్పష్టం చేసింది. గచ్చిబౌలిలో ఉన్న జంతువులు, పక్షులు, సరస్సులు వంటి పర్యావరణ అంశాలు పరిగణనలోకి తీసుకుని ఆ ప్రాంతాన్ని పర్యావరణ రక్షిత ప్రాంతంగా ప్రకటించాలంటూ సిఫార్సు చేసింది. అంతేకాకుండా, చెట్లు- తొలగించిన యంత్రాలను జప్తు చేసి, తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో సరైన అంచనా లేకుండా అభివృద్ధి పనులు ప్రారంభించడం సరికాదని సీఈసీ పేర్కొంది. అందువల్ల, అభివృద్ధి కార్యక్రమాలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించింది. భూమిపై హక్కు నిర్ణయించేవరకు టీ-జీఐఐసీ చేసే గుత్తేదారీ, లీజు, లావాదేవీలపై స్టే విధించాలని సిఫార్సు చేసిన సీఈసీ.. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, యూనివర్సిటీ-కి మురుగు కలుపుదల 12 నెలల్లో ఆపాలని సూచించింది. భూకబ్జా ఆరోపణల పై ప్రత్యేక విచారణ కమిటీ- నియమించాలని సీఈసీ కోరింది.




## సోనియా,రాహుల్‌లపై ఇడి కేసు


**నేడు ఇడికార్యాలయం ముందు ధర్నా: పిసిసి**

**హైదరాబాద్,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** సోనియా, రాహుల్‌లపై ఇడి కేసులకు నిరసనగాటీ-పీసీసీ ఆధ్వర్యంలో గురువారం ఈడీ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ వైఖరిని నిరసిస్తూ.. రేపు ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ధర్నాకు దిగనున్నట్లు- తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ఈడీ ఛార్జిషీట్లలో సోనియా, రాహుల్ పేర్లను కక్ష పూరితంగా చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపులను నిరసిస్తూ ధర్నా ఉంటు-ందని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనిలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మంగళవారం చార్జిషీటు- దాఖలు చేసింది. కాంగ్రెస్ ఓవర్ సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా మరికొందరు ముఖ్యనేతల పేర్లను కూడా చార్జిషీటు-లో పేర్కొంది. సోనియా, రాహుల్, ఇతర నాయకులు, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు- కంపెనీతో సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు మనీలాండరింగ్ కు పాల్పడ్డారని, నేరపూరిత కుట్ర పన్నారని ఫిర్యాదులో ఈడీ ఆరోపించింది. ఏప్రిల్ 25న ఈ కేసు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు- ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు తెలిపింది.

## సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

- 55 రోజులు దాటినా జాడలేని మృతుల ఆనవాళ్లు
- రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం 55 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరి 50 మీటర్ల ప్రాంతం వరకు 800 టన్నుల ఇనుము, 1200 క్యూబిక్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను తొలగించారు. మిగిలిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉందని, మిగిలిన వ్యర్థాలను తొలగిస్తే ప్రతికూల పరిణా మాలు ఎదుర్కోవాల్సి రావొచ్చని జీఎస్ఐ హెచ్చరించింది. సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ప్రమాదం ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటి నేపథ్యంలో అవసరమైన అనుమతులు తీసుకొని సహాయక చర్యలు చేపట్టాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్, ఎన్జీఆర్ఐ డైరెక్టర్, జీఎస్ఐ డిప్యూటీ- డైరెక్టర్ జనరల్, ఎన్సీఎస్ డైరెక్టర్, బీఆర్‌వో కల్నల్ పరీక్షిత్ మెహ్రా, తెలంగాణ పీసీసీఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ అదనపు డీజీ, సీడీవో సీఈ, నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ, ఎస్ఎల్‌బీసీ చీఫ్ ఇంజినీర్, నిపుణులు సాంకేతిక కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలోని చివరి 30 నుంచి



50 మీటర్ల క్రిటికల్ జోన్‌లో ఉన్న రాతి పొరల స్థితి కారణంగా ఆ ప్రాంతంలో ఎలాంటి సహాయక చర్యలు చేపట్టవద్దని జీఎస్ఐ సూచించింది.

ఈ నేపథ్యంలో ఆ క్రిటికల్ జోన్‌లో అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాల రూపకల్పనకు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. నిర్దిష్ట గడువులోగా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీసి కుటు-బసభ్యులకు అప్పగించేలా కమిటీ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సహాయక చర్యల్లో అపాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా కమిటీ- సూచనలు చేయాల్సి ఉంటుంది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీగా దాసోజు శ్రావణ్ ప్రమాణస్వీకారం

**హైదరాబాద్, ఏపిల్ర్ 16 (వార్త వేదిక సూర్య):** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్యే మంగళవారం అసెంబ్లీలోని దాసోజు శ్రావణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిసి శాల వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు



## ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

### టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం ఉదయం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఆధ్వర్యంలో హయత్ నగర్ టీ- నగర్ కాలనీలోని మధుయాష్కి గౌడ్ నివాసంనందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ కార్యదర్శి



ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బానోత్ సుజాత నాయక్, రాగుల వెంకటేశ్వర రెడ్డి, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నేతలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా, సేవాదళ్, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ ప్రతినిధులు హాజరయ్యారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. డివిజన్ల వారిగా సమీక్షలు నిర్వహించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడం, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విషయాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించి వారి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది.

## మాజీ పార్లమెంటు సభ్యులు కీ.శే. వి.తులసిరామ్‌కి ఘనంగా 5వ వర్ధంతి నిర్వహణ

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ ముద్దుబిడ్డ, భీష్మ పితామహుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు కీ"శే" వి. తులసిరామ్ 5వ వర్ధంతిని పురస్కరించుకొని జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ లోని అన్ని దళిత సంఘాల నాయకులు మహనీయుడైన తులసిరామ్ కి ఘనంగా నివాళులు అర్పించారు. జయంతి ఉత్సవాలను సజీవంగా, ప్రజల మధ్యకు తీసుకురావడంలో ఆయన చేసిన కృషి అమోఘమని కమిటీ అధ్యక్షుడు



ఎడ్లకాడి సూర్యం పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్రీ లలిత్ తులసిరామ్ హాజరై తన తాతగారి జ్ఞాపకాలను కమిటీ సభ్యులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పోయిల జీవన్ దాస్, పచ్చ శ్రీనివాస్, దాసరి రమేష్, మంగలారం శ్రీనివాస్, పత్యార నర్సింహ, వేము వందనం, గోల్కొండ రాజు కుమార్ (మాజీ అధ్యక్షులు), పంభాల రాజు, పోయిల మోహన్ రావు, ఇట్యాల వెంకటేష్, బలరామ్, సంజీవ, ఎడ్లకాడి చంద్ర శేఖర్, బర్ల సుమన్, కవ్వగూడెం జనార్ధన్, ప్రసాద్, సంతోష్, చాంద్, నరేష్, బబ్లు, కోడూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ రూరల్,ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** కట్టంగూర్ మండలం ఎరసానిగూడెం గ్రామానికి చెందిన ఆకిటి రాములు కుమారుడి వివాహానికి హాజరైయారు. అనంతరం నార్కెట్‌పల్లి మండలం ఏపి లింగోటం గ్రామానికి చెందిన చెరుకు యాదయ్య కుమారుడి వివాహానికి హాజరైయారు.. అనంతరం నార్కెట్‌పల్లి మండలం నెమ్మాని గ్రామానికి చెందిన పెళ్ళ నర్సింహ కుమారుడి వివాహానికి హాజరైయారు.



అనంతరం నార్కెట్‌పల్లి మండలం మాండ్ర గ్రామానికి చెందిన బింగి అంజయ్య కుమారుడి వివాహానికి హాజరైయారు. అనంతరం రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన గంపల రామచంద్రారెడ్డి సోదరుడి వివాహానికి హాజరైయారు.అనంతరం రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన బైకాని భాస్కర్ కుమారుడి వివాహానికి హాజరైయారు..

## చిట్యాల నూతన మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనుని శాలువాతో సన్మానించిన చికిలం మెట్ల అశోక్

**చిట్యాల, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** చిట్యాల నూతనంగా విచ్చేసినటువంటి మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను ని బిజెపి జిల్లా నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత చికిలం మెట్ల అశోక్ వార్డు ప్రజలతో కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. చిట్యాల పదో వార్డులో గల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. శివనేని గూడెం రోడ్డు లో ఇరువైపుల ఉన్న ఇండ్లలో ముత్యాలమ్మ గుడి ఏరియాలో ఉన్న ఇండ్లలోకి గత సంవత్సర కాలము నుండి మంచినీళ్లు రావడం లేదు వెంటనే ఆ ఇండ్లలోకి మంచినీటి కొరత తీర్చాలని కోరడం జరిగింది.

పాత శివనేనిగూడెంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న బీసీ ఎస్సీ కాలనీ ఇండ్లలోకి మిషన్ భగీరథ పైపులైను కలెక్షన్ ఇవ్వక నేటికీ ఇండ్లలోకి మిషన్ భగీరథ నీళ్లు లేక పోక ఆ ఇండ్ల ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వెంటనే మిషన్ భగీరథ పైప్ లైన్ వారి ఇళ్లలో కలెక్షన్ ఇచ్చి మిషన్ భగీరథ నీళ్లు వచ్చేటట్టుగా చూడాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు జయారపు రామకృష్ణ, ఆ కాలనీ కి చెందిన వార్డు ప్రజలు బండగోని వెంకట రాములు, గుండెబోయిన మల్లయ్య, మందడి మాసూవన్ రెడ్డి, అమరోజు మధుసూదన్, రాజు లక్ష్మీనారాయణ, తిరుపతయ్య



తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై యాసిడ్‌తో దాడి చేసి, హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు మరియు జరిమానా

### - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** మహిళపై యాసిడ్‌తో దాడి చేసి ఆధ్యాయాయత్నం చేసిన కేసులో నిందితుడికి 20 ఏళ్లు జైలు మరియు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు.

నాంపల్లి మండలం దామెర గ్రామానికి చెందిన బచ్చనబోయిన అలియాస్ పిట్టల మహేష్ తండ్రి పెద్దయ్య అదే గ్రామానికి చెందిన మహిళను వేధించి యాసిడ్‌తో చంపేందుకు యత్నించగా బాధితురాలు నిందితుడు పిట్టల మహేష్ పైన నాంపల్లి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేయగా బుధవారం నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టులో నేరం రుజువు కావడంతో నిందితుడికి సెక్షన్ 307 ఐపీసీ (హత్యాయత్నం )కింద నేరానికి పదేళ్ల జైలు శిక్ష మరియు రూ. 1000/- జరిమానా, సెక్షన్ 326-ఏ ఐపిసి(యాసిడ్ దాడి)కింద పదేళ్ల & జైలు శిక్ష మరియు రూ. 1000/- జరిమానా రెండూ ఏకకాలంలో (10+10= 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు మొత్తం జరిమానా మొత్తం 2000/-) విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు..

ఈ కేసులో సరైన ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు ఎస్.మహేశ్వర్, ఎస్ డి పి ఓ దేవరకొండ, డి.విజయ్ కుమార్, ఎస్ ఐ. ఆఫ్ పోలీస్, పి. ఎస్, నాంపల్లి , ప్రస్తుత ఏ ఎస్ పి, పి.మౌనిక, ఐపీఎస్ దేవరకొండ, సి. ఐ, డి.రాజు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నాంపల్లి సర్కిల్, ఎస్ హెచ్ ఓ, ఎం.శోభన్ బాబు, సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఏ పి పి, ఆర్.అఖిల, సిడి ఓ



బి.సైదులు, లైజన్ అధికారులు పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలి

- సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్
- ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి.
- అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగంగా మద్యం సేవించడంపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- ఫిర్యాదులను అంతర్జాలంలో నమోదు చేయాలి, రశీదు ఇచ్చి సత్వరం స్పందించాలి.
- నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ బుధవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి ఫిర్యాదుల నిర్వహణను తనిఖీ చేసినారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేయాలి, ఫిర్యాదుదారలతో గౌరవంగా, మర్యాదగా నడుచుకుంటూ వారికి పోలీసు సేవలపట్ల నమ్మకం కలిగేలా త్వరితగతిన ప్రాథమిక



దర్యాప్తు పూర్తిచేసి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నిర్వహణ, వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలు ఇతర సామాగ్రి పరిశీలించారు. సి సి కెమెరా కంట్రోల్ సెంటర్ ను పరిశీలించారు, పట్టణంలో సి సి కెమెరాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలి, సి సి కెమెరాల యొక్క ఉపయోగం ప్రజలకు వివరించాలని తెలిపినారు. రౌడీ షీటర్స్ పై, ల్యాండ్ గ్రాబర్స్ పై నిఘా ఉంచాలి ఇలాంటి వారి నుండి ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు పిర్యాదులు వస్తే, వ్యక్తులు ఎంతటివారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు, అలవాటుగా నేరాలకు పాల్పడే వారిపై, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలని తెలిపినారు. జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ప్రజల రద్దీ, వాహనాల రద్దీ దృష్ట్యా పోలీస్ శాఖ అత్యంత వేగంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వాహనాలు నడుపుతూ ఇతరులను ఇబ్బందులకు గురి చేసే విధంగా పెద్ద శబ్దాలతో వాహనాలు నడిపే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని,వాహనాలు సైతం సీజ్ చేయాలని తెలిపారు, పట్టణంలో నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పల్పడేవారిపై, బహిరంగంగా మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలి అన్నారు. రాత్రిళ్ళు పెట్రోలింగ్ నిర్వహిస్తూ కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు గమనించాలని అన్నారు. జాతీయ రహదారి వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే ఎన్ఫోర్స్మెంట్ కేసులు చేయాలని ఆదేశించారు. పోలీసు సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియపరచాలి, అందరూ కలిసి పని చేయాలని అన్నారు.ఎస్పి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎస్ ఐ లు ఆంజనేయులు, సైదులు, ప్రవీణ్, ఏడుకొండలు, సిబ్బంది ఉన్నారు.

## గ్రామాలు, తండాలలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** అన్ని గ్రామాలు, తండాలలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, మర్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఒ, సంబంధిత అధికారులతో తాగునీరు, ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వేసవిలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదని, అందువల్ల గ్రామాలు, తండాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తాగునీటి పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే తక్షణమే సమస్యను పరిష్కరించాలని, మండల స్థాయిలో వీలుకాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలంలో ఉన్న గ్రామాలు, తండాలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలని, గుర్తించిన పనులు చేపట్టేందుకు కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చూడాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పనులు పూర్తిచేయాలని, నియోజకవర్గ అధికారుల నియామకం ,అలాగే 200 ఇండ్లకు ఒక అధికారి నియామకం,



జాబితా పరిశీలన, తదితర అంశాలపై సమీక్షించారు.

అంతకు ముందు జిల్లా కలెక్టర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై డాక్టర్లతో మాట్లాడారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడివో మునయ్య, తదితరులు ఉన్నారు.

## కన్నకూతురి కోసమే సుపారీ హత్య

- కేసులో నలుగురి నిందితుల అరెస్టు.
- నిందితుల నుండి మారుతి జెన్ కార్, 2 బైకులు 6 సెల్ ఫోన్లు స్వాధీనం.
- నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16. (వార్త వేదిక సూర్య):** నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గీతాంజిలి అపార్ట్మెంట్ లో ని మణికంఠ కలర్ ల్యాబ్ ఓనర్ గద్దపాటి సురేశ్ హత్య కేసులో న లుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం సాయంత్రం ఏ ర్పాటు చేసిన మీడియా సమావే శంలో వివరాలు వెల్లడించారు.

రిటై ర్డ్ ఎక్సైజ్ సీఐ మాతరి వెంక టయ్య తన కుమార్తె గద్దపాటి ఉ మామహే శ్వరిని నకిరేకల్ పట్ట ణానికి చెందిన గద్దపాటి నరేష్ అనే యువకుడితో 2017లో వివాహం చేశాడు.కొన్నాళ్లవరకు సంసారం సజావుగా సాగినా, నరేష్ మరొక స్త్రీతో వివాహేతర సంబంధం పెట్టు కుని తన భార్యను దూరంగా ఉంచ డంతో ఆమెను శారీరకంగా మాన సికంగా హింసకు గురిచేస్తున్నాడు. దీంతో భార్యాభర్తల మధ్య వివాదా లు మొదలై కోర్టులో కేసు నడు స్తోంది. ఈ విషయానికి కారణం గద్దపాటి నరేష్ అన్న అయిన సురేష్ కార ణమని కక్ష పెంచుకున్నాడు. సు రేష్ కూడా మరొక స్త్రీతో చాలా కా లం నుంచి సాన్నిహిత్యంగా ఉం టూ తన భార్యకు దూరంగా ఉం టున్నాడు. అతడు తన తమ్ముడు నరేశ్ కూడా వివాహేతర సంబంధం కొనసాగించేందుకు ప్రోత్సహిస్తున్నా డని, అతడిని ఏ విధంగానైనా హతమార్చాలని ప్రణాళిక వేసుకున్నాడు.

సురేష్ ను చంపేస్తే తన అల్లుడు నరేష్ తన భార్యతో మంచిగా ఉం టాడన్న దురాలోచనతో పథకం ప్రకారము హైదరాబాదులోని కొత్తపేటకు చెందిన " స్మార్ట్ డిటెక్టివ్ ఏజెన్సీ" కి చెందిన చిక్కు కిరణ్ కుమార్ అలియాస్ సీకే కుమార్ ను సంప్రదించాడు. అతని ద్వార నిఘా పెట్టించాడు. దర్యాప్తులో నరేష్ మరో మహిళ తో సహజీవనం చేస్తూ ఒక పాపకు జన్మనిచ్చాడని సీకే కేమా రిపోర్ట్ ఇచ్చాడు. ఈ తతంగానికి సురేషే ప్రోత్సాహకుడేనని నమ్మిన వెంకట య్య, అతడి కుమార్తె ఉమా మ హేశ్వరి ఇద్దరు బలంగా నిర్ణయిం చుకుని హత్య చేయించాలని నిర్ణ యించారు. ఈ విషయంలో ఇరు వురూ కిరణ్ కుమార్ కు చెప్పగా అందుకు తాను తాను గతంలో నేవీలో కమ్యూనికేషన్ వింగ్ లో పని చేసినానని, ఆధారాలు దొర క్కుండా హత్య ఏ విధంగా చేయా లో తెలుసని వెంకటయ్యకు చె ప్పారు.దీంతో అంతా కుమ్మక్కై ముషం జగదీష్‌ను అనే వ్యక్తికి రూ.15లక్ష లు ఇచ్చి



రెక్కి నిర్వహించాలని కో రారు. అనుకున్న ప్రకారం ముందు గా రూ.2 లక్షలు అడ్వాన్స్ ఇచ్చా రు. ఈ పథకంలో భాగంగా, చిక్కు కిరణ్ కుమార్ జగదీష్ కు మరో రూ.3లక్షలు ఇస్తానని ఆశచూపిం చాడు. దీంతో నెల రోజుల నుంచి నల్లగొండలో తిరుగుతూ గద్దపాటి సురేశ్ కదలికలపై రెక్కినిర్వహిం చారు.

పక్కా పథకం ప్రకారమే ఈ నెల 11న సాయంత్రం కిరణ్ కుమార్ హైదరాబాద్‌లో హత్యకు కావాల్సిన చాకులు, మాస్కులు, టోపీలు, గ్లౌస్ లు సిద్ధం చేసుకుని కారులో బయలుదేరారు. నల్లగొం డకు వచే మార్గ మధ్యలో చెరువు గట్టు సమీపంలో, అప్పటికే వేచి చూ స్తున్న జగదీష్‌తో కలిసిన తర్వాత, వారు ఇద్దరూ రాత్రి 10:20 గంటలకు నల్లగొండ రా మగిరి సెంటర్ లో గల మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్ వద్దకు చేరు కున్నారు.

సురేష్ షాపు వద్దకు వ చ్చి తమకు ఫొటోలు ప్రింట్ కావాల ని అడుగగా, రాత్రి అయిందని, రేపు ఉదయం రమ్మని అన్నాడు. అర్జెంట్ గా కావాలని కోరగా, సురే ష్ ప్రింట్ వేయడానికి ఒప్పుకు న్నా డు. పనిలో నిమగ్నం అయ్యి ఉం డగా అదే అదునుగా భావించి అత నిపై కత్తులతో దాడి చేసి గొంతు కో సి, వీపు భాగంలో, కడుపులో విచ క్షణా రహితంగా పొడిచి దారుణం గా హత్య చేశారు. హత్య అనంత రం వారు బైక్ పై చెరువుగట్టుకు వెళ్లి రక్తం అంటిన దుస్తులు, కత్తు లు కారులో పెట్టుకుని మూసి వాగు సమీపంలో చెట్ల పొదలలో విసిరి, హైదరాబాద్ పారిపోయారు. నేర స్తులను బుధవారం అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరచి, అటునుం చి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

నిందితులనుంచి మారుతి జెన్ కారు, రెండు బైకులు, 6 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు. కేసు ను నల్లగొండ డీఎస్పీ కే.శివరాం రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ టూ టౌన్ సీఐ రాఘవరావు, శాలిగౌరా రం సీఐ కొండల్ రెడ్డి, నల్లగొండ 1 టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు వై.సైదులు, నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు, విష్ణు మూర్తి, సాయిప్రశాంత్ నాలుగు బృందాలుగా ఏర్పడి కేసును చేధిం చడంతో వారిని ఎస్పీ అభినం దించినారు.







# జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

**- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 16(వార్తా వేదిక సూర్య)** అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన దిశ సమావేశానికి ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు వివిధ శాఖల అభివృద్ధి పనుల సంబంధించిన పలు అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించి సమీక్షించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు మరింతగా కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను ప్రతి మూడు మాసాలకు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతీయ రహదారుల రంగంలో పనులు వేగవంతం అయ్యేలా తగిన చర్యలు



చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు, వాటి ఇంప్లిమెంటేషన్, వాటిలో జరుగుతున్న కార్యక్రమాల మీద అవగాహన కల్పించారు. ఈ దిశ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న నిధులు సంబంధిత శాఖలు ఎలా ఖర్చు చేస్తున్నారు, అవి ప్రజలకు గ్రౌండింగ్ అయితున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్థానిక శాసనసభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మాత్రమే ఎక్కువగా అవగాహన ఉంటుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆ విషయాలను పార్లమెంట్లో సెంట్రల్ మినిస్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. కింద ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో ఏం చేస్తే బాగుంటది ఏ పథకానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంది అని తెలుసుకొని ఆ పథకానికి ఎక్కువ నిధులు కేంద్రం నుండి తేవడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. కేంద్ర పథకాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేలా సంబంధిత అధికారులు లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఎంపీ కోరారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, సంబంధిత శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి.ఆర్కిటెక్చర్ పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్న సిరి లాస్య

**మోత్కూరు, ఏప్రిల్ 16 ( వార్త వేదిక సూర్య):**
హైదరాబాద్ లోని మొయినాబాద్ లో జె.బి.ఆర్. కళాశాలలో ఆర్కిటెక్చర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బొడ్డుపల్లి సిరి లాస్య శ్రీ వెంకటేశ్వర కళాశాల ఆఫ్ ఆర్కి టెక్చర్ ఆలయాలు- సాంప్రదాయాలు విభాగంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నట్లు సిరి లాస్య మోత్కూరు విలేకరులకు తెలిపారు.

వరల్డ్ హెరిటేజ్ డే సందర్భంగా బుధవారం నాడు శ్రీ వేంకటేశ్వర కళాశాల ఆఫ్ ఆర్కిటెక్చర్ దేవాలయాలు ,సంప్రదాయాలు విభాగంలో నిర్వహించిన ఈ పోటీల్లో సూర్య కిరణాలు నెలల ప్రకారం రాశుల మీద ప్రసరించే శ్రీ విద్యా శంకర ఆలయం తయారు చేసి రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి




గెలుచుకున్నానని చెప్పారు. అత్యద్భుతంగా సిరి లాస్య తయారు చేసిన శ్రీ విద్యా శంకర హిందూ దేవాలయం న్యాయనిర్ణేతలను, ప్రదర్శన కోసం వచ్చిన ప్రేక్షకులను అమితంగా ఆకట్టు కోవడం,రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకోవడం పట్ల జే.బీ.ఆర్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసి సిరి లాస్య"ను అభినందించినట్లు తెలిపారు. ఆర్కిటెక్చర్ పోటీల్లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి గెలుపొందిన సిరి లాస్యను వారి తల్లిదండ్రులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి - శ్రీ విద్య స్థానికులు కోమటి మత్స్యగిరి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, సజ్జనం పాండు, బయ్యని రాజు, మహ్మద్ రఫీ లు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన అర్ఓఅర్ చట్టంపై రెవిన్యూ అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 16(వార్తా వేదిక సూర్య)** భూభారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రతి ఒక్క రెవెన్యూ అధికారి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జిల్లాలోని తాసిల్దారులు, డిప్యూటీ తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బందికి భూ - భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి అనేది ఏమైనా భూ సమస్యలు ఉంటే సులభతరంగా భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించవచ్చని అన్నారు. ధరణి సమస్యలు పరిష్కారంకు భూమి ఉన్న ప్రతి మనిషికి ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డులు ప్రతి భూమి ఉన్న, నుండి జరగబోయే అవగాహన సదస్సులు, క్యాంపులు ద్వారా ప్రజలకు అర్థం అయ్యేలా అవగాహన కల్పించి వారి యొక్క భూ సమస్యలకు ఈ చట్టం సత్వర పరిష్కారం అవుతుందని తెలియజేయాలన్నారు. ప్రజలకు అర్థం అయ్యేలా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, కర పత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్క గ్రామ



సమావేశంలో రైతులు, ప్రజల సమస్యలు తెలుసుకుని ఈ చట్టం ద్వారా పరిష్కరించాలన్నారు. ప్రజలకు భూ సమస్యలకు శాశ్వత



పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారత్ ను ప్రజలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. సమావేశంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన పెన్షన్ పెంపు హామీని

# వృద్ధులకు, వికలాంగులకు వెంటనే అమలు చేయాలి

**- గుండు వెంకటనర్సు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**

**మోత్కూరు, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వృద్ధులకు ఇస్తున్న 2000 రూ..లను 4000 రూ..లకు వికలాంగులకు ఇస్తున్న 4000 రూ..లను 6000 రూ..లకు పెంచుతామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఏడాదిన్నర దాటినా పాత పెన్షన్ పెంచేది లేదు కొత్త పెన్షన్ ల ఊసే ఎత్తడం లేదని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు.బుధవారం నాడు మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలో వయస్సు 57 ఏళ్ల పై బడి ఉన్నా వృద్ధులకు ఏ అదారం లేని పేదలకు, ఆసరా పెన్షన్ పెద్ద దిక్కుగా ఉందని, ఎదిగిన వారి పిల్లలు దూరప్రాంతాలలో నివసించటం, నిరుపేద




కుటుంబాలలోని పెద్దలకు ఆసరా పెన్షన్ ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు.

గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చేముందు ఆసరా పెన్షన్ పొందే వయస్సును 60 సం.. నుండి 57సం.. వరకు తగ్గించి ఇస్తామని చెప్పినా మాట నిలబెట్టుకోలేకనే అధికారం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్దుల, వికలాంగుల, గీత, నేత వితంతువుల, పెన్షన్‌లను వెంటనే పెంచాలని వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కొత్త పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, సైదులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వం తూట్లు

**- జై బాబు.. జై భీమ్..**
**జై సంవిధాన్ ర్యాలీలో కాంగ్రెస్ నేతలు**

**మోత్కూరు, ఏప్రిల్ 16 (వార్త వేదిక సూర్య):**
భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజల స్వేచ్ఛయుతను లేకుండా రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మందుల సురేష్‌లు విమర్శించారు.

బుధవారం నాడు మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామంలో జై బాబు, జై భీమ్ , సంవిధాన్ మండల కో..ఆర్డినేటర్ సుంకిశాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందన్నారు.మాహత్మ గాంధీ అనుసరించిన శాంతిగా వేసుకొని రాజ్యాంగంలోని ఆర్టికల్స్ లో ఉన్నా అంశాలను వివరించారు. భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ఈ కార్యక్రమంలో సదర్శాపురం గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెర్ల




భాస్కర్,సోషల్ మీడియా ఇంచార్జులు బందెల రవి,పాలోజు శేఖర చారి, తీగల చంద్రయ్య, పర్రెపటి పరిమేష్, గొట్టే మధు, తీగల యాదయ్య, పర్రెపటి చిన్న బిక్షం,రాజుల బుచ్చినర్సు,పర్రెపటి యాదయ్య, తీగల రామచంద్రు, తీగల సోమయ్య, తీగల ఎల్లయ్య, దొండ బిక్షమయ్య, అల్లే యాదయ్య, ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.






# అంజయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు: ఏప్రిల్ 16 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పట్టు రంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడి ఆంజయ్యను కుటుంబ సభ్యులు హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స పొందుతూ బుధవారం తమ ఇంటికి చేరుకున్నారు. బుధవారం నాడు కాంగ్రెస్ మండల నాయకులు అంజయ్య ఇంటికి వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకొని, పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి , మండల నాయకులు ,మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల అంజయ్య, మండల కాంగ్రెస్ మండల నాయకులు బయ్యని రాజు ,కారుపోతుల శ్రీనివాస్, పోలినేని స్వామి రాయుడు, బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పోలీస్ అథారిటీ సభ్యులుగా

# వర్రే వెంకటేశ్వర్లు ఎంపిక పట్ల హర్షం

**మోత్కూరు ఏప్రిల్ 16 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులుగా మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి చెందిన వర్రె వెంకటేశ్వర్లు ఎంపిక పట్ల ఓ.యూ .జే.ఏ.సీ నేత తీగల శ్యామ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఈ మేరకు హైదరాబాద్ లో ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన వెంకటేశ్వర్లు తన చిన్నతనం నుంచే ఉద్యమ లక్షణాలను అలవార్చుకుని విద్యార్థి, యువజన సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించాలని శ్యామ్ గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో



సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమీషనర్ గా సమర్థవంతంగా పనిచేశారని ఆయన సేవలను గుర్తించి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులుగా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించాలని ఇంటింటా ప్రచారం

**మోత్కూరు (అడ్డగుడూరు) ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** 2025 -26 నూతన విధ్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రవేశాల కొరకై రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామంలో ప్రవేట్ పాఠశాలలు వద్దు..,.ప్రభుత్వ పాఠశాలను ముద్దు అని మోత్కూరు మండలం



పాటీ మాట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి అందిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దర్శనం వెంకన్న, గాదే వెంకటేశ్వర్లు, చిరుమర్తి యాదయ్య, డి.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## టీ.ఎస్.పి. సి.ఏ.సభ్యులుగా

# వర్రె నియామకం పట్ల హర్షం.. మత్సగిరి

**మోత్కూరు,ఏప్రిల్ 16 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులుగా మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి చెందిన వర్రె వెంకటేశ్వర్లు నియామకం పట్ల తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ సమాచార ప్రధాన కమిషనర్ గా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు తనదైన



ప్రత్యేక ముద్రను వేశారన్నారు. అదే విధంగా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ కి కూడా వన్నె తెస్తారనడంలో ఏలాంటి సందేహం లేదన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసే వెంకటేశ్వర్లు ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








# చలివేంద్రం ప్రారంభం

యాదగిరిగుట్ట,ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):
ఈరోజు మల్లాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు భూషోల్ల శ్రీనివాస్ గారి నాన్నగారైన భూషోల్ల సత్తయ్య గారి జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుచ్చుల జాహంగిర్ నాయకులు ఎర్ర ఐలయ్య శిఖ అరవింద్ లోహిత తరుపతి కర్రే మధు గోపి శ్రీనివాస్ మల్లేష్ కిష్టయ్య జిన్న బాలయ్య పుర్మ బాలయ్య శిఖ సాయి పాల్గొనడం జరిగింది.

## అంతటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

నారాయణపురం,ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):
సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన అంతటి వసంత- కీర్తిశేషులు ఇస్తారి గౌడ్ దంపతుల కుమార్తె దివ్య- శరత్ బాబు దంపతుల వివాహము శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి.



ఈ కార్యక్రమంలో పాలకూర గిరి, బల్లెం రామస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, రాచకొండ రమేష్ బాబు, దూసరి వెంకటేష్ గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, చిలివేరు అంజయ్య, గునుగంటి రాజు, ఉప్పల నాగరాజు, అంతటి స్వామి గౌడ్, బత్తుల మల్లయ్య, ఉప్పల నరేష్, పెద్దగోని విష్ణు గౌడ్, విడం సాయి కిషోర్, బాలగోని మల్లేష్ గౌడ్, కొండ నవీన్ గౌడ్, ఈసం శివకుమార్, బానోతు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు

వలిగొండ,ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):
ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారోత్సవాలు సందర్భంగా రామన్నపేట లో స్థానిక పద్మశాలి కాలనీలో ఇంటిలో ఉండే వంట గ్యాస్ గురించి అవగాహన సదస్సు




ఏర్పాటు చేసిన మంటలు వ్యాప్తి చెందుతే ఎలాంటి నియమాలు నిబంధనలు పాటించాలని స్థానిక ఫైర్ స్టేషన్ లీడింగ్ ఫైర్ మాన్ రామ్ నరసయ్య మిర్జా షఫీ బేగ్ జీ రవి ఎం పండు, జే వెంకటేశం ,వనం హర్షిని, చంద్రశేఖర్ ,ఎక్స్ ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మోత్కూరు, ఏప్రిల్ 16 (వార్త వేదిక సూర్య):
ఇళ్లలో గ్యాస్ సిలిండర్లు ,ఎలక్ట్రానిక్, జరిగే ప్రమాధాలను స్థానిక వెంకటేశ్వర కాలనీలో అగ్నిమాపక కేంద్రం ఎస్సై భీముడు నాయక్, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వేసవి కాలం వచ్చిందంటే




ఎలక్ట్రానిక్ వస్తువులు గ్యాస్ సిలిండర్లు జాగ్రత్తగా ఎప్పటికప్పుడు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది బి. అమరేందర్ రెడ్డి, జితేందర్, రవీందర్ నాయక్ మాజీ మున్సిపల్ కో...ఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన నీర్నెముల గ్రామ రైతులను ఆదుకోవాలి

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**

రామన్నపేట,ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):
నీర్నెంల గ్రామంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను పంటలను వెంటనే ఆదుకోవాలని,జిల్లా అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం- సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం వడగండ్ల వర్షంతో ధ్వంసమైన వరి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి కోతకొచ్చిన వరి పంట నిన్న నీర్నెంల గ్రామంలో ఏకధాటిగా కురిసిన వడగాండ్ల వానకు సుమారుగా 250 ఎకరాల వరిపంట నష్టం జరగగా పెట్టిన అప్పు చేసి పెట్టుబడులకు పెట్టి ఇప్పుడు దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు. వెంటనే జిల్లా క అధికార యంత్రాంగం నీర్నెంల గ్రామంలో పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 30వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్,జిల్లా కమిటి సభ్యులు బలగూరి అంజయ్య,మాజీ



వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్తదితర నాయకులు పాల్గొనగా పంట నష్టపోయిన రైతులు బండ జగన్మోహన్ రెడ్డి,కడారి వెంకన్న, బోయిని రామచంద్రం, మునుగోటి అంతయ్య, కొత్త రామచంద్రం, బోయిని మాధవి, ఆవుల అశోక్, ఆవుల అంజయ్య, కొత్త ఉపేందర్, ఆవుల మల్లేష్, చల్లమళ్ళ యాదయ్య, ముత్యాల నర్సింహ, ఆవుల లక్ష్మినారాయణ, కొత్త గణేష్, కొత్త సత్తయ్య, ఆవుల యాదయ్య, ఆవుల మురళి, సర్వి ఎల్లయ్య, సర్వి వెంకటయ్య తదితర రైతుల వరి పంట నష్టపోయింది అని తెలిపారు.

## మాదిగ జర్నలిస్టు ఫోరం మండల సహాయ కార్యదర్శి బోయ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రముఖ సీనియర్ జర్నలిస్టు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్.బి. రాములుకు ఘనంగా సన్మానం

నారాయణపురం, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఆర్ బి రాములు జన్మదిన సందర్భంగా మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల సహాయ కార్యదర్శి బోయ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ జన్మించిన ప్రతి మానవుడు గెలుపు కోసం ప్రయత్నం చేయాలి. సమాజానికి ఆదర్శప్రాయంగా నిలిచి మంచి పేరు ప్రఖ్యాతలు రాష్ట్రానికి కానీ దేశాన్ని కానీ మంచి పేరు తేవాలని అన్నారు. తల్లిదండ్రుల పేర్లను మంచి ప్రక్రియతగా గ్రామానికి యువతకు మంచి మార్గాన్ని చూపి ఎంతోమంది ఆదర్శంగా ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి శ్రీకాంత్, రేవనపల్లి శివ, రేవనపల్లి వంశీ, అబ్బనగొని వంశీ, బోయ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**బీ ఆర్ ఎస్ పార్టి మోటకొండూరు మండల అధ్యక్షుడు బొట్ల యాదగిరి**

**మండల కేంద్రంలోనీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం**

మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:
ఈనెల 27న వరంగల్‌లో జరిగే బి ఆర్ ఎస్ పార్టి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీ అర్ ఎస్ పార్టి మోటకొండూరు మండల అధ్యక్షుడు బొట్ల యాదగిరి అన్నారు. మోటకొండూరు మండల కేంద్రంలోనీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పన్నాల అంజి రెడ్డి, మోటకొండూర్ టౌన్ యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్ ,ఆలేరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జీవలికపల్లి వెంకటేష్




,నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు నల్ల జాంగిర్, టిఆర్ఎస్ మండల నాయకులు బోలగాని లక్ష్మీనారాయణ ,పోతుకంటి బిక్షపతి, రేగు చంద్రం, బొట్ల ప్రశాంత్ ,వంగపల్లి నరేష్, కొల్లూరి రాజు, రేగు అయిలయ్య, నాంపల్లి భాను కొల్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు

## వంగాల రాములమ్మకు పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):
సీనియర్ నాయకులు.. కనగల్ సింగిల్ విండో చైర్మన్.. వంగాల సహదేవ రెడ్డి మాతృమూర్తి.. వంగాల రాములమ్మ (97) బుధవారం మరణించారు.విషయం తెలుసుకున్న నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి... కనగల్ మండలం లచ్చుగూడెం గ్రామంలోని నివాసంలో...వారి పార్థివ దేహాన్ని సందర్శించి..నివాళు లు అర్పించారు... కుటుంబ సభ్యులను పరామర్శించి.. తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి రెడ్డి,కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, కనగల్ మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య, పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,జీ యడవెల్లి సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్.. బల్గూరి మల్లయ్య రామగిరి శ్రీధర్ రావు,కడారి కృష్ణయ్య, జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి, లోడంగి గోవర్ధన్,రావుల శ్రీనివాస రెడ్డి,సిరిగిరి వెంకట్ రెడ్డి, సయ్యద్ జాఫర్,గుండెబోయిన జంగయ్య, ఖైరగోని వెంకన్న వనపర్తి నాగేశ్వర్ రావు,నామ నగేష్, బోయనపల్లి జానయ్య,పగిల్ల యాదయ్య, నల్లబోతు యాదగిరి,బుర్రి ఆశీర్వాదం, శిరసాల కిషన్, దోమలపల్లి యాదగిరి ఆదిమూలం సుంకిరెడ్డి



శంకర్ రెడ్డి, కదిరే శ్రీశైలం చెన్నగోని నాగరాజు లింగయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలి

- **భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి**
- **భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్**

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):
స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడంతోపాటు, అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లి నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ వరకు వందలాది మంది వికలాంగులతో పాదయాత్ర నిర్వహిస్తామని, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడించారు.రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తమ పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించడంతోపాటు, అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లి నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ వరకు వందలాది మంది వికలాంగులతో త్వరలోనే పాదయాత్ర నిర్వహిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం కందగట్లలో సంఘం జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సంఘం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ



ఎన్నికల ముందు అనేక వేదికల్లో అనేక బహిరంగ సభల్లో వికలాంగుల పెన్షన్ ను అధికారంలోకి వచ్చిన అదే నెల నుంచి 6000 పెంచుతామని, ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, వికలాంగుల సంక్షేమ శాఖను, మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చి వికలాంగుల సమాజాన్ని మాయమాటలతో నమ్మించి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి తమ సమస్యల పరిష్కరించ కుండా, తమ వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న ధోరణి, తమను ఎంతో ఆవేదనకు గురి చేస్తుందని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తమ ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుం డటం తమను ఎంతగానో బాధిస్తుందని, ఒకపక్క స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు వేగంగా చర్యలు తీసుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, స్వతంత్ర భారత వనిలో ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాకుండా మీనమేషాలు లెక్కిస్తున్న తీరు అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా నేటికీ వికలాంగుల పింఛను 6000 కు పెంచని తీరు, ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించని తీరు, వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించని తీరు వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయని తీరు, తమ వికలాంగుల సమాజాన్ని తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయని, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకొని అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ అవకాశం కల్పించి రాజ్యాధికారంలో భాగ్యస్వామ్యం చేయాలని, లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి మోసపూరిత పాలనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని,హక్కుల సాధన కోసం అసెంబ్లీ ఎన్నికల హామీల అమలు కోసం శాంతియుత మార్గంలో ఉద్యమం చేస్తున్న తమను అక్రమ అరెస్టులు, అక్రమ నిర్బంధాలతో నిర్బంధించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సంఘం జిల్లా యువజన విభాగం నాయకులు గుంటి శివకుమార్, సంఘం మండల నాయకులు ఆరూరి బాబు, తురపాటి చిన్న వెంకన్న, తురపాటి పెద్ద వెంకన్న,మహిళా నాయకురాలు జక్కల నరసమ్మ, గోగుల కలమ్మ, బీరెల్లి కలమ్మ, శ్రీరాములు, లింగయ్య, మద్దెల గోపయ్య, శ్రీరాములు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## నకిరేకల్ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి..

**-నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** నకిరేకల్ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, బుధవారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో 1 కోటి 70 లక్షల రూపాయలు వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత - శ్రీనివాస్, అధికారులు, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో ఇల్లు దగ్ధం ప్రమాద స్థలాన్ని పరిశీలించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):** నకిరేకల్ పట్టణానికి చెందిన పజ్జూరి కృష్ణ స్వగృహం ప్రమాదవశాత్తు ఇళ్ళు పూర్తిగా దగ్ధం అయ్యింది. ప్రమాద





సంఘటన స్థలాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు. జరిగిన నష్టాన్ని స్వయంగా బాధితులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు మాట్లాడుతూ.. కట్టుబట్టలతో సహా సర్వం కోల్పోయామని మీరే మాకు అండగా ఉండాలని ఈ ప్రమాదాన్ని ఊహించ లేదని వాపోయారు. తక్షణమే బాధితులకు దుస్తులు, నెల వరకు కావాల్సిన నిత్యావసరాల సరుకులను పంపిణీ చేస్తా అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హామి ఇచ్చారు.

## ప్రమాదకరంగా మారిన గుంత

**నల్లగొండ, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలోని 20వ వార్డు పెద్దబండ సెంటర్లో మురికిగుంట ప్రమాదకరంగా ఉందని దానిని వెంటనే పూడ్చాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ అధికారులను కోరారు. బుధవారం ఉదయము వార్డు ప్రజలతో కలిసి దానిని పరిశీలన చేయడం జరిగింది. వాహనదారులు రోడ్డు వెంబడి వెళ్లాలంటే గుంతలో పడి అనేకమంది గాయాలపాలు కావడం జరుగుతుంది కలెక్టరేట్ నుండి పెద్ద బండమీదగా బస్టాండ్ కుండే రోడ్డు నిత్యం రద్దీగా



ఉండే రోడ్డు మధ్యలో పెద్ద గుంత ఏర్పడి నెలలు గడుస్తున్న, అనేకమంది వాహనదారులు గాయాలపాలు అవుతున్న పరిస్థితి ఉన్నది . ఈ దారి వెంబడి కలెక్టరేట్ నుండి బస్టాండ్ బస్టాండ్ నుండి కలెక్టరేట్ కు అధికారులు ప్రతిరోజు ప్రతినిత్యం తిరుగుతున్న పట్టించుకునే పరిస్థితి లేదు.మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఈ మురికి గుంటను వెంటనే పూడ్చివేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో బొజ్జ సైదులు, బచ్చలికూర పాపయ్య బోల్ల బ్రహ్మయ్య, బాచ్చాలకురి రాధాకృష్ణ పాల్గొన్నారు .

## రమణ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోలి మధుసూదన్ రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** బిజెపి పార్టీ లీడర్ టిఆర్ ఎమ్మేస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు లోకనబోయిన రమణ ముదిరాజ్ జన్మదినము సందర్భంగా బుధవారం నల్గొండ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి ,నకరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మండల వెంకన్న, నల్గొండ పట్టణ



ఉపాధ్యక్షుడు మంగిలిపల్లి కిషన్, టంగుటూరి శ్యామ్, సుచరిత తదితరులు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లోకనబోయిన రమణ ముదిరాజ్ రాష్ట్రవ్యాప్తంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

- కాంగ్రెస్ ఎన్నికల్లో జిపి కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి.
- ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మె సిద్ధమవుతాం. .
- సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16.( వార్త వేదిక సూర్య):** గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు, పర్మినెంట్ ఇతర పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మరియు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్ల నిర్వహణ పన్నుల వసులు తదితర పనులు నిర్వహిస్తు ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీకార్మికుల పట్ల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకొస్తే గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనాలు పెంచుతామని,అర్హత కలిగిన వారిని పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా కష్టాలు పోతాయని ఆశపడ్డ కార్మికులకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి గ్రామపంచాయతీ కార్మికుల పైన ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పుగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని,బిల్ కలెక్టర్ కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు. నల్గొండ జిల్లాలో గతంలో ఇచ్చిన సర్కులర్లను అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.పోస్టల్ బీమా ఆదివారం సెలవు ఎనిమిది గంటల పని బట్టలు చెప్పులు నూనెలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.మల్టీ పర్పస్ పేరుతో కార్మికులను వేధించడం ఆపాలని,ఎండలు తీవ్రంగా ఉన్నందున ఒక్కపూట పనులే కార్మికులతో చేయించాలని, ఆన్లైన్లో లేని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, పొన్న అంజయ్య, పిసర్వయ్య, ఎర్ర అరుణ, నరసయ్య, జానయ్య,రామలింగయ్య, ఎండి జహీర్ పి చంద్రయ్య, సైదులు,మరియమ్మ, రమేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు**

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** ఈ నెల 21, 22 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఏ ఐ టి యు సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

బుధవారం ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..

నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయటం జరిగింది. ఈ చట్టాన్ని అమలు చేయించడం కోసం ఎన్నో పోరాటాలు చేస్తూనే ఉన్నాం. నిజమైన కార్మికులు సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకునే విధంగా లేబర్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల బోగస్ కార్మికులకు కూడా లేబర్ కార్డు తీసుకొని లబ్ధి పొందుతున్నారు. ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పనిచేసే కార్మికులకు తంబూ పడక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున తంబూ విధానం రద్దు చేసేందుకు పోరాటం నిర్వహించాలి. బోగస్ కార్డులు మొత్తం ఏరి వేయాలి .సంక్షేమ బోర్డులో కోట్ల రూపాయల డబ్బులు ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేయడంలో తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి కార్మికులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కాన్పులకు, పెళ్లిళ్లకు, సహజ మరణానికి, ప్రమాదం మరణానికి ఇస్తున్న డబ్బులు పెరిగిన ధరల దృష్ట ఏమాత్రం సరిపోవటం లేదని వాటిని రెట్టింపు చేయాలని




ఏఐటియుసి డిమాండ్ చేస్తుంది. 50 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల అడ్డాల వద్ద షెల్టర్ నిర్మించి మంచినీరు, బాత్రూం సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ చట్టాల వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంక్షేమ బోర్డుని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. హక్కుల సాధన కోసం కార్మికులు పోరాటాల్లో పాల్గొనాలీ ఈ రంగం లో పనిచేస్తున్న వేలాది మంది భవన నిర్మాణ కార్మికులకు పెరిగిన ముడి సరుకుల ధరల వల్ల పనులు దొరకక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది. దరఖాస్తు చేసుకున్న కార్మికులకు వెంటనే కొత్త కార్డు లు ఇవ్వాలి, క్లెయిమ్ ల డబ్బులు మంజూరు చేయాలి. ఆన్లైన్ పొరపాటు వల్ల చాలా తప్పులు దొర్లుతున్నాయని ఆధార్ అప్డేట్ల కోసం రెన్యువల్స్ కోసం రోజుల తరబడి కార్మికులు లేబర్ కార్యాలయాల చుట్టు తిరిగిన పనులు కావడం లేదు. కావున భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో జరగబోయే పోరాటాల గురించి ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుంది. ఈ నెల 21 ,22 తేదీలలో మహాసభ జరుగుతుందనీ 21 వ తేదీ ఉదయం 10 ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందని కావున భవన మరియు ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దోటి వెంకన్న,ప్రధాన కార్యదర్శి నూనే వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు కేవస్ రెడ్డి పానం వెంకట్ రాములు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు సకినాల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బెల్లం శివయ్య,పట్టణ అధ్యక్షులు గుండె రవి,రెవల్లి యాదయ్య, నాయకులు గుల్లి నరేందర్,వెంకన్న నర్సయ్య, అక్కలయ్య తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి:సిపిఎం

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిన 552 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్స్ ఇవ్వాలని లిసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు.బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో నల్లగొండ డిప్యూటీ తాసిల్దార్ తబిత కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగు మాసాల నుండి అనేక రూపాల్లో నిరసనలు తెలియజేసినప్పటికీ కలెక్టర్ ఆర్డీవో ఎంఆర్ఓలను రెండు దఫాలుగా కలిసి చెప్పినప్పటికీ అధికార యంత్రాంగం. అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం గా వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల పట్ల అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉండడం సరైనది కాదని, పేదవాళ్లంటే చులకన చూడడం సరికాదని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని ఫండ్స్ రిలీజ్ చేస్తామని చెప్పి నామమాత్రంగా అక్కడ ఒక చిన్న కాలువలు గుంటలు తీసి వదిలేసిన పరిస్థితి కనబడుతుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక



సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనేక రూపాల్లో ఆందోళన చేసినప్పటికీ అధికారులు స్పందించే పరిస్థితి కనబడుటలేదని ప్రత్యక్ష కార్యచరణ తీసుకొని గృహప్రవేశాలు చేయించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులకు తెలియజేశారు. డబుల్ బెడ్ రూమ్ పోరాట సాధన కమిటీ కన్వీనర్,మాజీ కౌన్సిలర్ అవుట. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ. ఎమ్మార్వో ఆర్డీవో ఆదేశాల మేరకు ఇప్పటివరకు ఓపికతో ఉన్న నల్గొండ పట్టణంలో ఉండే డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు. తో కలిసి ప్రత్యేక కార్యచరణ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఈనెల 21 నుండి 25 వరకు రిలే నిరాహార దీక్షలు. తాసిల్దార్ కార్యాలయం ముందు. నిర్వహిస్తున్నట్లు తెలిపారు అప్పటికి పరిష్కారం కానీ ఎడల ఆమరణ దీక్ష కూడా వెళ్లడానికి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు సిద్ధంగా ఉన్నారని ఏది ఏమైనా అధికారులు బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, డబల్ బెడ్ రూమ్ పోరాట సాధన కమిటీ సభ్యులు కీసర ప్రశాంతి, పగిళ్ల శీను, ఆవుల జాన్సన్, ఎలిమినేటి వెంకటమ్మ, రామగిరి నాగలక్ష్మి, పార్వతి,. టీ విశాలాక్షి, మిరియాల గణేషు ,వెంకటేశ్వర్లు, విజయ లక్ష్మి, పగిళ్ళ జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కప్పల విజయ మరణం విప్లవోద్యమాలకు తీరని లోటు

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 16.( వార్త వేదిక సూర్య):** సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఊట్కూరు గ్రామ కమిటీ సభ్యులు, ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) జిల్లా నాయకురాలు కప్పల విజయ సంతాప సభ గ్రామ సీనియర్ నాయకుడు వేముల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. కామ్రేడ్ విజయ ను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి విజయ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం డేవిడ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. కామ్రేడ్ కప్పల విజయ వ్యవస్థ మార్పు కోసం జరిగే అనేక పోరాటాలలో పాల్గొన్నదని, దోపిడీ,పీడన ,అసమానతలు లేని నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం అహర్నిశలు కృషి చేసిందని కొనియాడారు. కామ్రేడ్ యానాల మల్లారెడ్డి అందించిన స్ఫూర్తితో ప్రేరణ పొంది చిన్ననాటి నుండే విప్లవ కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితురాలై ఈ వ్యవస్థ మార్పు కోసం ఆయుధం పట్టుకొని అడవి ఉద్యమంలో పాల్గొన్నదని తెలిపారు. ఊటుకూరు గ్రామంలో జరిగే పోరాటాలలో అలుపెరగని శ్రమ చేసిందని అన్నారు. కూలి రేట్ల పెంపు కోసం, జీతగాళ్ల జీతాల పెంపు కోసం, కూలి రేట్ల పెంపు కోసం తన ఆట,పాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిందని పేర్కొన్నారు. సారా మహమ్మారికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రగతిశీల మహిళా సంఘం కార్యకర్తగా క్రియాశీలకంగా పాల్గొన్నదని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం అరుణోదయ కళాకారులతో తన ఆట,పాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిందని అన్నారు. స్త్రీ,పురుష సమానత్వం కోసం ప్రగతిశీల మహిళా సంఘం చేసే పోరాటాలలో అనేకమంది మహిళలను సమీకృతం చేసిందని తెలిపారు.

కామ్రేడ్ కప్పల విజయ మరణం సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీకి, ప్రగతిశీల మహిళా ఉద్యమానికి, ప్రజాస్వామ్య




ఉద్యమాలకు తీరని లోటు అని తెలిపారు. దోపిడీ వర్గాలు లేని సమాజం కోసం బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేయడమే కామ్రేడ్ విజయకు నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిడోజు వెంకటేశ్వర్లు, బివి చారి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గజ్జి రవి, పుట్ట సత్తయ్య, సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు బందారు వెంకన్న, బొంగరాల నరసింహ, యానాల సత్తిరెడ్డి, ఏనుగు సత్తిరెడ్డి, రావుల తారమ్మ, సామ నర్సిరెడ్డి, సిలువేరు జానయ్య, కుంభం వెంకటేశం, అంబటి వెంకటేశం, కల్లూరు అయోధ్య, విజయ కుమారుడు ఇటికాల వెంకటేష్, అరుణోదయ నాయకులు పిట్టల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## అందరికీ ఆరోగ్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం..

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** పేదలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉన్నత ప్రమాణాలతో కూడిన మెరుగైన వైద్యం అందించి, అందరికీ ఆరోగ్యం అందించడమే ప్రధాన ధ్యేయం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.. బుధవారం నాడు నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రిని నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు... నిర్మాణ వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..95% ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగింది.

ఈ నెల చివరి నాటికి పూర్తి అవుతుంది 5 ఆపరేషన్ థియేటర్ అందుబాటులో ఉన్నాయి.. కార్పొరేట్ వైద్య తరలో వైద్య సేవలు అందుబాటులోకి రాబోతున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తాం అన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## అర్హులైన అందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 16 (వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లాలో అర్హులైన పేదలందరూ రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకొని పెన్షన్ల కొరకు దరఖాస్తులు చేసుకొని ఆరు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని అర్హులైన వారందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని అఖిలభారత ప్రజాతంత్రం మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు .బుదవారం ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ రేషన్ కార్డులలో చేర్పుల మార్పులకు అవకాశం ఇవ్వాలని కోరారు. మహిళా పొదుపు సంఘాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ వెంటనే మంజూరు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలిబోయిన వరలక్ష్మి కొండ అనురాధ జిట్టా సరోజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామిక జర్నలిస్టుల ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళి..

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ప్రజాస్వామిక జర్నలిస్టుల యూనియన్ గౌరవ అధ్యక్షులు గోలి ఏడుకొండలు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రజాస్వామిక



జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని డిఇఓ కార్యాలయం ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోలి ఏడుకొండలు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో ఉన్న అసమానతలను రూపుమాపేందుకు ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగం రూపొందించి ఓటు అనే ఆయుధాన్ని కల్పించిన గొప్ప మహోన్నత వ్యక్తిని అన్నారు.. నేడు దేశంలో కుల వివక్షత ఇంకా కొనసాగుతుందని ఈ కుల వ్యవస్థను రూపుమాపేందుకు బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తెలగమల్లా దశరథ, అన్ని మల్ల క్రాంతి, చేపూరి అనిల్. బాలరాజు, సిహెచ్ నవీన్, పేరం సుభాష్, వీరుడు వెంకన్న, దారరాజు, తదిరులు పాల్గొన్నారు

## అంగన్వాడి సెంటర్‌లో పోషణ అభియాన్ కార్యక్రమం

**చిట్యాల,ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** చిట్యాల మండలం సుంకేనపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. శాంతకుమారి పాల్గొని మాట్లాడుతూ ప్రతి గర్భిణీ మరియు బాలింతలు తక్కువ ఖర్చుతో కూడిన పోషక పదార్థాలను ఆహారంగా తీసుకోవాలని అన్నారు. ఆకుకూరలు మొలకలు గుడ్లు రాగులు శనిగలు మొదలైన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల రక్తహీనత లేకుండా ఉండగలుగుతారని అన్నారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం వల్ల గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆశా వర్కర్లు సుజాత సంధ్యలు. మరియు అంగన్వాడి టీచర్స్ గంగాపురం భాగ్యమ్మ. మారం రజిత గర్భిణీ స్త్రీలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - తాహసిల్దార్ దేవా సింగ్

**నాంపల్లి, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ దేవా సింగ్ అన్నారు. మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో మండల సమైక్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తులను నమ్మకుండా ప్రభుత్వం అందించే మద్దతు ధర ధాన్యం కొనుగోలు కేంద్రంలోని లభిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ శర్మ, ఏవో శివ కుమార్, ఎపిఎం వినోద్,మండల సమైక్య అధ్యక్షురాలు కమిటీ నెంబర్స్ ఇందిర వెంకటమ్మ భవాని, ఏఈఓ జగన్ సీ సి లు మసన సత్యనారాయణ, శ్రీశైలం, నాగమ్మ రైతులు దశరథ వెంకటయ్య సైదయ్య ,రాములు పాల్గొన్నారు.



# వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవాలను విజయవంతం చేయాలి

### - నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల,ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా..ఈ నెల 27న వరంగల్ లో పార్టీ ఆవిర్భవ రజతోత్సవ సభ నేపథ్యంలో చిట్యాల మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పీడనను అంతమొందించేందుకు పోరాటాల ఖిల్లా.. ఓరుగల్లు జిల్లా నుండే సమర శంఖం గులాబీ దళపతి కేసీఆర్ పూరించనిన్నారు అని అన్నారు.వరంగల్ సభకు అన్ని గ్రామాలు, వార్డుల నుంచి బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలి.

2001లో కెసిఆర్ ఒక్కడిగా బయటకు వచ్చి తెలంగాణ రాష్ట్రం కోసం లక్షల సైన్యాన్ని కదిలించారు. 14 ఏండ్లు శ్రమించి ఢిల్లీ పెద్ద మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించారు. తెచ్చిన తెలంగాణ అభివృద్ధి కోసం కెసిఆర్ నే సీఎం కావాలని ప్రజలు గెలిపించారు. ప్రజలు ఇచ్చిన అవకాశం మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల ఆకాంక్షల మేరకు తీర్చి దిద్దారూ. సమైక్య పాలనలో కరెంట్ లేక, నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వాటిని సొంత రాష్ట్రంలో ఒక్కొక్కటి పరిస్కారం చేస్తూ వచ్చారు.

మిషన్ కాకతీయతో సాగునీరు, ఉచిత కరెంట్, పెట్టుబడి సాయంగా రైతు బంధు లాంటివి ఎన్నో చేసి రాష్ట్రాన్ని వ్యవసాయంలో దేశంలోనే అగ్రగామిగా తీర్చి దిద్దారు. కరోనాలో సైతం మద్దతు ధరకు ధన్యం కొన్నారు. 2 వేల పెన్షన్, కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్స్ లాంటి




ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారు. కెసిఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్న సమయం లో తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చారు. కానీ నేటికీ ఆరు గ్యారంటిలతో పాటు ఏది అమలు చేయడం లేదు. 15 వేల రైతుభరోసా, 2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 4వేల పెన్షన్ ఏది ఇప్పటికి నెరవేర్చలేదు.

ధాన్యం రైతుల ఇబ్బందులు పట్టించుకోవడం లేదు. రైతులను గాలికి వదిలేసారు. సన్న వడ్లకు బోనస్ అడ్రెస్స్ లేదు. ప్రభుత్వ తీరుతో రైతులు సన్నలకు బోనస్ కాదనుకుంటూ మిల్లర్లకే అమ్ముకుంటున్నారు.

రైతుల ఇబ్బందులపై వెంటనే దృష్టి సారించాలి. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.లేకుంటే బిఆరెస్ ఆధ్వర్యంలో మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వం వెంట పడతాం. గ్రామాల్లో సర్పంచ్‌లు లేక పాలన కుంటు పడింది. ప్రజల సమస్యలు పట్టించుకునే వారు లేరు.

కరెంట్ కోతలు పెరిగి పోయాయి. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి. కేసీఆర్ పదేళ్ల పాలనలో స్వర్ణయుగం

తెలంగాణా ప్రజల గుండెల్లో కేసీఆర్.. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు,పోలీసులు ఎవ్వరైనా ఊరుకునేదే లేదు.. మళ్ళీ వచ్చేది మేమే ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదు. భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీ దే అన్ని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుంకరి యాదగిరి. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య. చిట్యాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి. బిఆర్ఎస్ జిల్లా నాయకులు. కొలను వెంకటేశం గౌడ్. రాచకొండ కిష్టయ్యలు పాల్గొన్నారు.

# పట్టణంలోని 13 14 వ వార్డు మర్రిగూడలో అటల్ బిహారీ వాజ్ పాయి శతజయంతి సందర్భంగా బస్తీ చలో అభియాన్...

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** స్థానిక మర్రిగూడెం 13.14వ వార్డులో అటల్ బీహార్ వాజ్ పాయ్ శతజయంతి ఉత్సవాలలో భాగంగా బస్తీ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ పాల్గొన్నారు .పట్టణ 2 అధ్యక్షులు మిర్యాల వెంకటేశం ఆధ్వర్యంలో మర్రిగూడెం హనుమాన్ దేవాలయాన్ని శుద్ధి చేయడం జరిగింది.

అలాగే బస్తి దావాకానా, ప్రైమరీ స్కూల్. హై స్కూల్. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించా రు.ఇక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికున్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అలాగే హైస్కూల్లో చాలా రోజుల నుంచి మున్సిపల్ సిబ్బంది చెత్త సేకరణ చేయటం



చాలా చెత్త హైస్కూల్లో పేరుకుపోయింది. ఆ సమస్య గురించి వెంటనే నల్లగొండ మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చేసి చెప్పడం జరిగింది. అలాగే ఊరిలో ఉన్న పెద్దవాళ్లను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కౌన్సిల్ మెంబర్ బీపంగి జగ్జీవన్ రామ్ , నలగొండ నల్గొండ పట్టణ ఉపాధ్యక్షులు ఏమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు నల్లగొండ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బిపంగి చంటి , బిజెపి నాయకులు దొండ ముతేష్ , నల్లగొండ చేనేత సెల్ కో కన్వీనర్ కటికం శ్రీధర్, భూత అధ్యక్షులు బుర్ర నాగేష్ ,బూత్ అధ్యక్షులు పందుల వెంకటేష్ , బిజెపి నాయకులు శివ , తదితరులు పాల్గొన్నారు.

# "కుల వివక్ష అంతం కావాలి - నిందితులకు ఉరిశిక్ష వేయాలి"

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నిడమనూరు మండల పరిధిలోని బొక్క ముంతలపాడు గ్రామానికి చెందిన ధర్మారపు మల్లీశ్వరి పై జరిగిన అమానవీయ దాడి మరియు హత్యను తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. మల్లీశ్వరి హత్య కేసులో నిందితుడు కుక్కల జాన్ రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేసి, కఠినమైన శిక్ష విధించాలని బాధిత కుటుంబ సభ్యులు మరియు బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేసారు.ఈ నేపథ్యంలో స్వేరోస్ రాష్ట్ర కో కన్వీనర్ అనుముల సురేష్ స్వేరో, కెవిపిఎస్ నాయకుడు పాలడుగు నాగార్జున , స్వేరోస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు బొజ పాండు స్వేరో, మాదిగ సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ కత్తుల జగన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా జనరల్ సెక్రటరీ కత్తుల సన్నీ మాదిగ, చింత శివరామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షురాలు రత్నకుమారి కలిసి బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించారు.వారు మీడియాతో మాట్లాడుతూ..ఇది కేవలం వ్యక్తిగతంగా జరిగిన ఘటన కాదు, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఓ బహుజన మహిళపై జరిగిన దాడి,నిందితుడికి శిక్షగా ఉరిశిక్షే సరైన తీర్పు అని




అన్నారు.మల్లీశ్వరి హత్యను ఆపాదించడానికి పాలకులు ఆలస్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉద్ధృతమవుతాయని హెచ్చరించారు.

## నల్లగొండ పట్టణం మన్యం చెల్కలో ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

**నల్లగొండ, ఏప్రిల్ 16 (వార్త వేదిక సూర్య):** నల్లగొండ వన్ టౌన్ పరిధిలోని మాన్యం చెలకలో కత్తుల మాధురి (26) ఇంట్లో ఫ్యాన్‌కి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. నల్లగొండ వన్ టౌన్ సిఐ ఎమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి చెప్పిన వివరాల ప్రకారం .నల్గొండ పట్టణంలోని మన్యంచెల్క కాలనీకి చెందిన కత్తుల రూప భర్త లేట్ ఎల్లయ్య, వయస్సు 42 సం, నల్గొండ పట్టణంలో వంట పని చేసుకుని జీవనం సాగిస్తుంది. అయితే,రోజు మాదిరిగానే బుధవారం ఉదయం 6. గంటల ప్రాంతంలో తన వంట పని నిమిత్తం ఇంటి నుండి పనికి వెళ్ళిపోయింది. ఆమె చిన్న కూతురు అయిన కత్తుల మాధురి తండ్రి ఎల్లయ్య లేట్, వయస్సు 26 సం,, ఒక్కతే ఇంట్లో ఉంది. తన పని ముగించుకుని సాయంత్రం 4. గంటల ప్రాంతంలో ఇంటికి రాగా తన చిన్నకూతురు ఇంట్లోని ఫ్యాన్ కి చీరతో ఊరి వేసుకుని చనిపోయి ఉంది. తనకి కొద్దిరోజుల క్రితమే వివాహం నిశ్చ హించినారు . మరణ కారణం తెలుసుకొనుటకి గాను మృతురాలి తల్లి పిర్యాదు మేరకు నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కేసు నమోదు చేసినారు.



## రబీ ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

**నల్లగొండ జిల్లా, ఏప్రిల్ 16(వార్త వేదిక సూర్య):** రబీ ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. రబీ ధాన్యం కొనుగోలు విషయమై బుధవారం తన ఛాంబర్లో నిర్వహించిన కొర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ,అకాల వర్షాలు, గాలులు అన్నిటిని దృష్టిలో ఉంచుకొని జాప్యం చేయకుండా ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, ఈ విషయంలో మిల్లర్లు, ధాన్యం కొనుగోలు నిర్వాహకులు అందరూ సహకరించాలని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేలా పౌరసరఫరాల ఎన్ ఫోర్సుమెంట్ విభాగం అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి హరీష్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

- పెనపహాడ్ పోలీస్ స్టేషన్ తనికి చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ
- ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలి.
- సిబ్బంది బాధ్యతగా పని చేయాలి.
- గ్రామ పోలీసు అధికారి ప్రణాళిక ప్రకారం పని చేయాలి.
- కె. నరసింహ ఐపిఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పీ.

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):** పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా ఈరోజు పెనపహాడ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సందర్శించారు. స్టేషన్ రికార్డును, స్టేషన్ పరిసరాలు, వివిధ రకాల నేరాల్లో స్వాధీనం చేసుకోబడిన వాహనాలు, ఫిర్యాదుల నమోదు ప్రాథమిక దర్యాప్తు మొదలగు అంశాలను పరిశీలించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని ఎలాంటి సమస్యలున్నా అధికారులకు తెలపాలని కోరారు. సిబ్బంది ప్రతిఒక్కరూ బాధ్యతగా పని చేయాలి, డయల్ 100 పిర్యాదులు,



పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యలపై త్వరగా స్పందించాలి అని ఆదేశించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టంగా పని చేయాలి, గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను ప్రణాళికతో అమలు చేయాలని అన్నారు, గ్రామ పోలీసు అధికారులు గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుగా సమాచారం వచ్చేలా సమాచార వనరులు వృద్ధి చేసుకోవాలి అన్నారు. ప్రతిరోజు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలకు సన్నితంగా ఉంటూ పోలీస్ సేవలను అందించాలని ఆదేశించారు. మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణాను పటిష్టంగా నిరోధించాలని ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేసి రవాణా చేసే వారిని బైండోవర్ చేయడం, వాహనాలు సీజ్ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి రవాణా చేసిన కేసుల్లో ఉన్న నిందితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి వారి కదలికలను నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తేవాలని సామాజిక అంశాల గురించి వివరించాలని, నేరాలకు పాల్పడితే చట్ట పరిధిలో శిక్షలు అనుభవించాల్సి వస్తుందని తెలియజేయాలి అన్నారు. సమస్యలు సృష్టించే వారిని గుర్తించి వారిలో మార్పు వచ్చేలా చూడాలన్నారు. దొంగతనాలు లాంటివి జరగకుండా ప్రజల్లో భద్రత పరమైన చైతన్యం తేవాలి అన్నారు, కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తులు గ్రామాల్లోకి వస్తే ఆశ్రయం ఇవ్వవద్దు, పోలీసు వారికి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సి సి కెమెరాల ఏర్పాటుకు గ్రామాల్లో ప్రజలు ముందుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సి ఐ రాజశేఖర్, స్థానిక ఎస్ ఐ గోపికృష్ణ, సిబ్బంది ఉన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## గోసేవ, ఆధ్యాత్మిక సేవకుగాను ఉగాది 2025 పురస్కారాన్ని అందుకున్న పెండెం శ్రీనివాస్

**తుర్కపల్లి, ఏప్రిల్ 16(వార్తా వేదిక సూర్య):** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం శ్రీనివాస్ గురు స్వామి 2025 ఉగాది నంది పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం ఉజ్వల సంస్థ ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆధ్యాత్మికవేత్తలు, ప్రముఖులకు, వివిధ రంగాల్లో సేవలకు గాను పెండెం శ్రీనివాస్ గురు స్వామికి గోసేవ, ఆధ్యాత్మిక సేవకు గాను నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారాన్ని ప్రముఖ జ్యోతిష్య సంఖ్యాశాస్త్రా నిపుణులు బ్రహ్మశ్రీ దైవజ్ఞ శర్మ, కేరళ జోతిష్యపండితులు శివనరసింహన్ తాంత్రి లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉజ్వల సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి,సంస్థ ప్రతినిధి సతీష్ యాదవ్, ,మహాశాస్త్రసేవాసంస్థ చైర్మన్ సూదగాని రాజుగురు స్వామి పాల్గొన్నారు. తుర్కపల్లి మండల వాసికి ఉగాది నంది పురస్కారం రావడంతో పలువురు అభినందనలు తెలియజేశారు

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు పంపిణీ

**తుర్కపల్లి, ఏప్రిల్ 16(వార్తా వేదిక సూర్య):** గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి



మండలం గోపాలపురం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎండి శంషొద్దీన్, పెండెం ప్రవీణ్, గోపాలమిత్రలు వీరు, బాలేష్, రైతులు పాల్గొన్నారు.

## సంఘ సంస్కర్త వీరేశలింగం పంతులుకి నివాళులర్పించిన కళ్యాణదుర్గం టిడిపి సీనియర్ నాయకులు

**కళ్యాణదుర్గం,ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):** సంఘ సంస్కర్త, తొలి తెలుగు నాటకకర్త వీరేశలింగం పంతులు అని కళ్యాణదుర్గం టిడిపి సీనియర్ నాయకులు అన్నారు. కల్యాణదుర్గం శాసన సభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి సీనియర్ నాయకులు నివాళులు అర్పించారు. వితంతు



వివాహాలు జరిపించడంతో పాటు సాంఘిక దురాచారాలపై ఆనాడే పోరాటాలు చేసిన వీరేశలింగం పంతులు సంఘసేవ, సాహితీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,మోరెపల్లి మల్లికార్జున, గోళ్ళ రమేష్ .మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ రాజశేఖర్,ముదిగల్లు,శ్రీనివాస్ రెడ్డి, కామక్కపల్లి నాగరాజు, తలరి ఒంటిమిద్ది సత్తి, ఊటంకి రామాంజినేయులు, సునిల్ కుమార్, పెద్దన్న, ఇటుకల రామాంజి,, కునే సాయినాధ్, వడ్డే నాగరాజు, బంట్రోతు ముంజు, శ్రీరాములు, గోపాల్, అజయ్ వర్లీ రాజు, మోరెపల్లి నాగరాజు, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 16/04/2025, బుధవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 25,66,665/-**

**శ్రీ స్వామి వారికి 600 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 30,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 76,750/- |
| కైంకర్యములు | - | 2,001/- |
| సుప్రభాతం. | - | 5,500/- |
| బ్రేక్ దర్శనం. | - | 71,400/- |
| వ్రతాలు | - | 43,200/- |
| వాహన పూజలు | - | 3,000/- |
| VIP దర్శనం | - | 90,000/- |
| ప్రచారశాఖ | - | 8550/- |
| పాతగుట్ట | - | 17,520/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,84,500/- |
| యాదఋషి నిలయం | - | 40,888/- |
| సువర్ణ పుష్పార్చన | - | 43,864/- |
| శివాలయం | - | 4,300/- |
| శాశ్వత పూజలు. | - | 25,000/- |
| పుష్కరిణి | - | 600/- |
| ప్రసాదవిక్రయం | - | 4,85,160/- |
| లాకర్స్ | - | Nill |
| అన్నదానం | - | 6,432/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 14,16,000/- |
| ఇతరములు | - | Nill |










# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చౌటుప్పల్, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):** పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి S.లింగోటం, నేలపట్ల, మందోళ్ల గూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గార్లు కలిసి ప్రారంభించారు. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర Aగ్రేడ్ 2320/-, B.గ్రేడ్ 2300/- పొందాలని తెలియజేశారు.

రైతులు తమ ధాన్యంలో తాలు, పెద్ద, రాళ్లు లేకుండా శుభ్రపరుచుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు చలువ పందిర్లు, మంచినీటి సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈనెల 17న రోజున ఉదయం 8.00 మసీదు గూడెం, 8:30 నక్కలగూడెం,9 గంటలకు పెద్ద కొండూరు, 10:30 గం॥లకు ఏఎంసి చౌటుప్పల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల రైతులు కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో పాల్గొనగలరు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వెంటనే కాంటాలు వేయించగలమని తెలిపారు. కాంటాలు వేసిన బస్తాలు కేటాయించిన రైస్ మిల్లుకు పంపనున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు డైరెక్టర్స్ లను, పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎం. నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్స్ బో రెం నర్సి రెడ్డి, పబ్బతి వెంకటయ్య మరియు ఏఎంసి డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, చప్పిడి సంజీవరెడ్డి,ఢిల్లీ చంద్రకళ బోయ పొందు,మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి,చెన్నబోయిన వెంకటేశం, గిరకంటి నిరంజన్ గౌడ్,ముప్పిడి శీను,వెలగ రాజశేఖర్ రెడ్డి,పాశం సంజీవ, బోరం ప్రకాష్ రెడ్డి, కోడెం రాములు, కొత్త పర్వతాలు, చిన్నం బాలరాజు,పబ్బతి ఆంజనేయులు,బొడిగ ఆనంద్ గౌడ్, యాట యోగానందం,బీమిడి ప్రదీప్,బొమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రాఘవ రెడ్డి,బాతరాజు లింగస్వామి,బాతరాజు యాదయ్య, బి ప్రతాప్ రెడ్డి, తూర్పింటి యాదయ్య, పల్లం రమేష్,కార్యదర్శి వై రమేష్, ఏఈఓ శంకరయ్య, ఆయా గ్రామాల రైతులు ఇన్చార్జులు,పి నరేష్,శ్రీశైలం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వరంగల్ సభ విజయవంతం కోసం

# యువత పాదయాత్ర

**చౌటుప్పల్, ఏప్రిల్ 16 (వార్తా వేదిక సూర్య):** వరంగల్ జిల్లాలో ఈ నెల 17వ తేదీన నిర్వహించ తలపెట్టిన బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను విజయవంతం కావాలని కోరుతూ పార్టీ విద్యార్థి విభాగం చేపట్టిన పాదయాత్ర బుధవారం చౌటుప్పల్ కు చేరుకుంది. ఈ యాత్రకు చౌటుప్పల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్ లు యాత్రకు ఘనంగా స్వాగతం పలికి స్వయంగా యాత్రలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాదయాత్ర ఓ యువశక్తి సందేశమని, రాష్ట్రం కోసం, నాయకత్వం కోసం, ప్రజల భవిష్యత్ కోసం యువత చూపుతున్న అంకితభావం అభినందనీయమన్నారు. కెసిఆర్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిదని, వరంగల్ సభను ఘనంగా జరిపేందుకు ప్రతి



కార్యకర్త ఒక్క అడుగు వేయాలన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం: కడారి కల్పన

**చౌటుప్పల్, ఏప్రిల్ 16 (వార్తావేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫ్లమైందని చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన అన్నారు బుధవారం భారతీయ జనతా పార్టీ, చౌటుప్పల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 9 వ వార్డు, మరియు 10 వ వార్డులలో చౌటుప్పల్ హైస్కూల్ సమీపములో ప్రజల. నుండి బుధవారం దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మోసపోయేటప్పుడు ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను పూర్తిగా మోసం చేసిందని ఆమె అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పైన గడుస్తున్న మహిళలకు పింఛన్లు 2000 నుండి 4000 ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆమె కోరారు ప్రజల నుండి సమస్యల ప్రతిపత్రాలు స్వీకరించారు. స్వీకరించిన వినతి పత్రాలను ఎమ్మార్వో కు మరియు జిల్లా కలెక్టర్ కు పంపించి ఈ



యొక్క హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో .ప్రజలనుండి మంచి స్పందన రావడం ఆనందదాయకం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, వనం



ధనుంజయ్య గోషిక పురుషోత్తం, ముత్యాల బూపాల్ రెడ్డి తడక సురేఖ, గోషిక నీరజ, బడుగు కృష్ణ గారు గోషిక ధనుంజయ,గోషిక భావనారుషి , పందుల స్వామి, గోషిక నరహరి, గంజి నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని నిలబెట్టండి..దేశం నిలబడుతుంది

- ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించండి
- గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పుల కుప్ప
- అభివృద్ధి చేసుకుంటూనే ముందుకు సాగుతున్నాం
- అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ




**అమరావతి,ఏప్రిల్16(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రామీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతముందుకు వెళుతున్నా.. గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్- 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు.. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASA CHARY ,and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality,Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com